బడుగు, బలహీన వర్గాలు చైతన్యం కావాలి

- బీసీ జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్

మాట్లాడుతున్న జాజాల శ్రీనివాసులు

బిజినేపల్లి, ఏప్రిల్ 9: బడుగు, బల హీన వర్గాల ప్రజలు మరింత చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రహదారి కూడలిలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఆడవారి చదువు కోసం ఆనాడే పూలే ఎంతో కృషి చేయడం తెలిపారు. 90శాతానికి పైగా ఉన్న బడుగు, బల హీన వర్గాలు చైతన్యమై ముందుకు సాగాలన్నారు. పూలే ఆశయసాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కాశీం, బైకాని శ్రీనివాస్‌యాదవ్, దిలీపాచారి, కుర్మయ్య, విజయ్, బాల్‌రాజు, రాజేందర్‌గౌడ్, మధు, ఎల్లస్వామి, మల్లికార్జున్, రాము, అశోక్, శంకర్, రామ స్గౌడ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డులో ప్రాతినిధ్యం కల్పించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 9: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు ఎం బాలనర్సింహ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి నర్సింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలో వారు మాట్లాడుతూ... సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, మెడికల్ చెకప్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, నాయకులు డి.వెంకటస్వామి, శ్రీనివాసులు, దేశమోని లింగం, సిద్దేశి విజయ్, మైబు, లక్ష్మయ్య, సత్యం పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఉన్నత విద్యా మండలి చైర్మన్

చైర్మన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 9: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా డ్డి మంగళవారం సందర్శించారు. హైదరా బాద్ నుంచి నాగర్‌కర్నూల్ వెళ్తున్న ఆయన మార్గ మధ్యలో తిమ్మాజిపేట పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు, తరగతిగదుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విదార్థుల సామర్థ్యం, గత పరీక్షలలో ఫలితాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. జీహెచ్ఎం సత్యనారాయణట్టి పాల్గొన్నారు.

గుర్తింపు తెచ్చిన వారే క్లబ్‌కు మూలస్తంభాలు

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 9: లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దొడ్ల రాధారెడ్డి అధ్యక్షతన హిమాలయ హోటల్‌లో మంగళవారం రాత్రి సమావేశం నిర్వహించి గతంలో పనిచేసిన అధ్యక్షులను సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. 35సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చారని వారే క్లబ్‌కు మూల స్తంభమని అన్నారు. క్లబ్ అధ్యక్షుడు రాధా డ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పని చేయడం సంతోషంగా ఉందని మాజీ అధ్యక్షులను సన్మానించుకోవడం ఒక మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వాస లక్ష్మీ, కో-శాధికారి నాగరాణి, నరేందర్‌రెడ్డి, నెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అచ్చుతా డ్డి, మహేందర్‌రెడ్డి, పర మేశ్వర్ రెడ్డి, శైలజ, స్వరూపలు పాల్గొన్నారు.

ఆర్‌డీటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, ఏప్రిల్ 9: ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ పేద రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అందరివాడని ఏకలాజీ డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని రైతు వేదికల్లో బుధవారం ఫాదర్ జయంతిని శ్రీశైలం రిజియన్, లింగాల ఏరియా కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి హాజరైన యూజర్ కమిటీ సభ్యులు ఫాదర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం రైతులు కేక్ కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకున్నారు. అనంతరం ఏకలాజీ డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. 1969లో స్పెయిన్ దేశం నుంచి భారత దేశానికి సేవ చేయడానికి వచ్చి ఉమ్మడి రాష్ట్ర అనంతపూర్‌ను దత్తత తీసుకొని విద్య, ఆరోగ్యంతోపాటు వ్యవసాయరంగంలో సేవలను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో రాధ, సిబ్బంది ఆంజనేయులు, రామ్మోహన్, రాంబాబు, హరినాథ్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాజిపేట, ఏప్రిల్ 9: స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో మార్చి 15న ప్రారంభమైన భీంధీక్ష, ఈ నెల 14న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో ముగియనున్న సందర్భంగా నిర్వహించనున్న సభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం మండలంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నెట్వర్క్ రాష్ట్ర నాయకులు విజయకుమార్ మాట్లాడుతూ.. ముగింపు సభకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నారని, ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, నాయకులు లక్ష్మయ్య, వెంకటేశ్, కాళ్లరాజు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలంగా M/s SUDEEPAA Chits Pvt. Ltd., కస్టమర్లకు తెలియజేయునది ఏమనగా, మా యొక్క చిట్ ఫండ్ కంపెనీ శాఖలు, మహబూబ్‌నగర్, నారాయణపేట మరియు వనపర్తిలో గల కస్టమర్లకు చిట్ డబ్బులు బకాయిలు ఉన్నవి మరియు కంపెనీకి రావలసిన రికవరి డబ్బులు వసూలు చేసి కస్టమర్లకు చెల్లించుటకు చట్టపరమైన అనుమతులు తీసుకొని (Registrar of Chits Telangana / IG. Stamps & Registration) మా కంపెనీ న్యాయవాది శ్రీ వాడ్యాల శ్రీనివాస్‌రెడ్డిగారి ద్వారా, Asbitration Cases సంబంధిత Dy. Registrar of Chits గారి నుండి ఉత్తర్వులు తీసుకొని, రికవరీ చేసి కస్టమర్లకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించుటకు సిద్ధముగా ఉన్నాము. కావున కస్టమర్లు అందరూ సహకరించవలసిందిగా ప్రార్థన.

ఇట్లు
M/s SUDEEPAA Chits Pvt. Ltd.,
Mahabubnagar

47రోజులుగా శ్రమిస్తున్నా.. లభించని మృతదేహాలు

- కొనసాగుతున్న లోకోట్రైన్ ట్రక్కు పునరుద్ధరణ పనులు

సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి

అచ్చంపేట, ఏప్రిల్ 9 : శ్రీశైలం ఎడమగట్టుకాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఆరు గల్లంతు కోసం 47రోజులుగా శ్రమిస్తున్న ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ప్రమాదం జరిగినప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర 12 బృందాలు మూడు షిఫ్టులుగా నిరంతరం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్న ఆరు గల్లంతికి సంబంధించిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఈనెల 11 వరకు కన్వేయర్ బెల్టు పొడిగింపు పనుల్లో ఇదే చివరగా ఉంటుందని అధికారులు అంటున్నారు. అయితే 13.730 మీటర్ల వరకు కన్వేయర్ బెల్టు ఉండగా మరో 70 మీటర్ల వరకు పొడి గించేందుకు పనులు కొనసాగతుండగా మరోవైపు లోపల పేరుకు పోయిన మట్టి, బురద, శిథిలాలను బయటకు తరలిస్తున్నారు. టీబీఎం భాగాలు, రాళ్లు, శిథిలాలు లోకోట్రైన్ ఫ్లాట్‌ఫాం ద్వారా బయటకు తరలిస్తున్నారు. లోకోట్రైన్ ట్రక్కును మరికొంత దూరం వరకు వెళ్లేవిధంగా పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. ఈ నెల16 వరకు లోపల 70 మీటర్ల వరకు ఉన్న శిథిలాలను బయటకు తీసే పనులు పూర్తి చేసే విధంగా సహాయక బృందాలు లక్ష్యంగా పెట్టు కొని పనులు వేగవంతం చేశారు. 13.938 కిలో మీటర్ల ప్రదేశం నుంచి సహాయక చర్యలు చేపట్టడం అత్యంత ప్రమాదకరంగా ఉన్నది. చివర 45మీటర్ల వరకు సహాయక చర్యలు చేపట్టడానికి అవకాశం లేనందున అక్కడి వరకు కంచె ఏర్పాటు చేశారు. చివరగా 70మీటర్లు దాటి మిగిలిన 45 మీటర్ల వైపు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు చేపట్టారు. 70 మీటర్ల వరకు ఉన్న శిథిలాలు, మట్టి, బురద పూర్తిగా తొలగించేందుకు సహాయక చర్యలు కొనసాగతున్నాయి.

పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారి:

బుధవారం టన్నెల్ ఇన్‌లెట్ -1 ఆఫీసు వద్ద ప్రత్యేక అధికారి శివశంకర్‌లోతేటి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టన్నెల్‌లోపల మట్టి తవ్వకాలు, స్టీల్ కత్తిరింపు, డీవాటరింగ్ ప్రక్రియ, కన్వేయర్ బెల్టు, వెంటిలేషన్ వంటి చర్యలు కొనసాగతున్నాయన్నారు. లోకోట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కూడా వేగంగా కొనసాగతోందన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్‌మైన్స్ సీనియర్ శాస్త్రవేత్త జీసీ నవీన్, నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాసులు, కంపెనీ సీనియర్ ఇంజినీర్ సంజయ్‌కుమార్‌సింగ్‌లు పాల్గొని ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించారు.

నేడు మాజీ ఎమ్మెల్యే గువ్వల పర్యటన

అమ్రాబాద్, ఏప్రిల్ 9 : నియోజవర్గంలోని పదర మండలంలో గురువారం మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు పర్యటించనున్నట్లు పార్టీ శ్రేణులు బుధవారం తెలిపారు. ఉదయం 10గంటలకు మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో పూజ కార్యక్రమం, అనంతరం కోడోనిపల్లిలో పిడుగుపాటుకు మరణించిన వారి కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. అనంతరం పలు శుభకార్యాల యల్లో పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల నాయకులు కోరారు.

ఎమ్మెల్యేకు వినతి..

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 9: నల్లమలలోని సలేశ్వరం లింగమయ్య దర్శనానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం సక్రమంగా లేదని అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే వంశీకృష్ణకు అభివృద్ధి కమిటీ సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు రాబోయే జాతరకు అన్ని వసతులను ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు మాకం సుధాకర్, చైర్మన్ బళ్లారి సుధాకర్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఆంగోత్ ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రం అందజేత..

వెల్దండ, ఏప్రిల్ 9: మండలానికి చెందిన అల్లడి రంగయ్యకు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రూ.25 వేలు వెచ్చించి వినికిడి యంత్రాన్ని బహుకరించారు.. గత కొంతకాలంగా వినికిడి సమస్యతో బాధపడుతున్న ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించి వినికిడి యంత్రాన్ని కొను గోలు చేసి బుధవారం వెల్దండలో అందజేశారు. నాయకులు భూపతి రెడ్డి, చెమ్మల తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, ఎండీ రషీద్, కృపానందం, ఎండీ అమీద్, శివరాజ్, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిశీలన

వంగూరు, ఏప్రిల్ 9: మండలంలోని ఎంపీడీవో కార్యాలయానికి బుధవారం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫిరంగి హాజరై అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం యువకులు వ్యక్తి గత రుణాల కోసం ఇప్పటివరకు చేసుకున్న 644 దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, దరఖాస్తు చేసుకున్న యువకులతో సమావేశం నిర్వహించి యువకులకు రాజీవ్ యువ వికాసంపై మోటివేషన్ చేశారు. ఎంపీడీవో బ్రహ్మచారి, ఎంపీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

దళితబంధు నిధులు మంజూరు చేయాలి

చారకొండ, ఏప్రిల్ 9: దళితుల అభ్యున్నతి కోసం గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసు కొచ్చిన దళిత బంధు పథకంలో రెండో విడతకు ఎంపికైన లబ్ధిదారులకు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ.. బుధవారం ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్‌కు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రమేశ్, నాగార్జున, గణేశ్, మల్లేశ్, శివ మాట్లాడుతూ రెండోవిడత దళిత బంధులో మండలంలో 279మంది లబ్ధిదారులకుకేసీఆర్‌హయాంలోనే మంజూరు చేశారని చెప్పారు.

ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలి

బల్మూరు, ఏప్రిల్ 9: ప్రభుత్వం ప్రవేశ పట్టిన ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని జిల్లా హౌజింగ్ పీడీ సంగప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జినుకుంట గ్రామంలో ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం నాణ్యతగా ఉండాలని, పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు రావన్నారు. కార్యక్రమంలో డీఈ ఆనంద్‌రెడ్డి, ఏఈ రాజీవ్‌రెడ్డి, ఎంపీడీవో రాఘవులు, కార్యదర్శి నిరంజన్ తదితరులు ఉన్నారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

చారకొండ, ఏప్రిల్ 9: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకే వర్తిస్తుందని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతు వేదికలో రాజీవ్ యువ వికాస్ పథకంపై దరఖాస్తుదారులకు అవగాహన కల్పించారు. మండలంలో ఇప్పటి వరకు 1080 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసిన్నట్లు చెప్పారు.వెంకటేశ్‌గౌడ్, నాయకులు బాల్‌రాంగౌడ్, మహేందర్, వెంకటయ్యగౌడ్, శివగౌడ్, శ్రీనివాసులు, రామకృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ శ్రీను, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- సజావుగా సమ్మెటివ్ పరీక్షలు ప్రారంభం
- డీఈవో రమేశ్ కుమార్

పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సమ్మెటివ్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీచేస్తున్న డీఈవో

వెల్దండ, ఏప్రిల్ 9: నేటి నుంచి నాగర్‌కర్నూల్ జిల్లాలో 1వ తరగతి నుంచి 9వ తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని డీఈవో రమేశ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్, తుంకి బండతండా ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటీవ్ అసెస్మెంట్-2 పరీక్షలను డీఈవో పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు గాలి వెలుతురు పుష్కలంగా ఉండేలా గదుల్లోనే ఏర్పాటుచేయాలని డీఈవో హెచ్ఎంలను ఆదేశించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను డీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటి నుంచి తొమ్మిది దరగతి విద్యార్థులకు సమ్మేటీవ్ అసెస్మెంట్-2 పరీక్షలు నేటి నుంచి 17 వరకు పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల అనంతరం జవాబుపత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, ఏప్రిల్ 23న ఫలితాలు వెల్లడించాలని, అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని డీఈవో ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా వ్యప్తంగా 1100 వివిధ మాధ్యమాల పాఠశాలలో 1నుంచి 9వ తరగతి వరకు సుమారుగా 1లక్షకు పైగా విద్యార్థులు నేటినుంచి ప్రారంభమైన ఎస్ఏ-2 పరీక్షల్లో హాజరవుతున్నారన్నారు. డీఈవో తోపాటు బుక్ మేనేజర్ నర్సింహులు, ఎంఈవో చంద్రుడు నాయక్ తదితరులు ఉన్నారు.

సజావుగా పది మూల్యాంకనం

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 9: జిల్లాలోని పది మూల్యాంకనం సజావుగా కొనసాగుతుందని నేటికీ 32.63 శాతం పూర్తయిందని డీఈవో రమేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పది జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ఆయన పరిశీలించారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 1,34, 461 పేపర్లను ఈ నెల 15నాటికి మూల్యాంకన ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గదుల్లో కొనసాగుతున్న మూల్యాంకనం ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. బుధవారం వరకు మొత్తం 43898పేపర్ల మూల్యాంకనం పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఏసీ రాజశేఖర్‌రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కుర్మయ్య, యాదగిరి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, పర్యవేక్షణ అధికారులు లతా డేవి, సత్యనారాయణట్టిడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం డీఈవో రమేశ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డైనింగ్‌హాల్, కిచన్ షెడ్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.. పరిశుభ్రత విషయంలో ఎక్కడ రాజీపడొద్దన్నారు. వంటకు ఉపయోగించే నీళ్లు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఎస్ఏ 2పరీల్లో పాల్గొంటున్న విద్యార్థులతో మాట్లాడారు. డీఈవోతపాటు నర్సింహ, ప్రత్యేక అధికారి శ్రీలత ఉన్నారు.

గొర్రెలమందపై కుక్కల దాడి

అచ్చంపేట/రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని నడింపల్లి శివారులో గొర్రెల దొడ్డిలో ప్రవేశించిన వీధి కుక్కులు 25 గొర్రెలను చంపి మరో 25 గొర్రెలను తీవ్ర గాయాలపాలు చేసిన ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకున్నది. బాధిత రైతులు సాయిలు, మెడమోని రేణయ్య తెలిపిన వివరాలిలా.. తమ పొలంలోని దొడ్డిలో గొర్రెలను ఉంచగా వీధి కుక్కలు మంగళవారం అర్ధరాత్రి మందపై దాడి చేసి చంపి తీవ్రంగా గాయాలపాలు చేశాయని రైతులు వాపోయారు. దాదాపు రూ.2.50 లక్షలు ఆస్తి నష్టం వటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి

కోడేరు, ఏప్రిల్ 9: కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి తన వ్యవసాయ పొలం సమీపంలో చెట్టుకు ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలో చేటుచేసుకున్నది. వివరాలిలా.. మండలానికి చెందిన గొల్ల గుంత నిరంజన్ (55) ఇంట్లో కుటుంబీకులతో గొడవ పడి ఈ నెల 7న ఇంట్లోనుంచి బైటికి వెళ్లి పోయాడు. కుటుంబీకులు రెండు రోజులుగా ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం మండల శివారులోని ఎత్తం గట్టు సమీపంలో మేకలను తీసుకెళ్లిన వ్యక్తులు గమనించి చెట్టుకు ఉరి వేసుకున్నట్లు కుటుంబీకులకు సమాచారమందించారు. మృతుడికి భార్య వెంకటమ్మ ఇద్దరు కుమారుడు సంతానం ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసునమోదు

తాడూరు, ఏప్రిల్ 9: మండలంలోని మేడిపూర్ సమీపంలో ఉన్న దుందుబీ వాగులో నుంచి రాజు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుధవారం ఇసుకను తరలిస్తుండడంతో యాది డ్డేపల్లి గ్రామం వద్ద పోలీసులు పట్టుకున్నారు. వాహనానికి సంబంధించి వివరాలు తెలుసు కోగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తేలింది. దీంతో వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. అనంతరం రాజుపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళా మృతి

లింగాల, ఏప్రిల్ 9:ప్రమాదవశాత్తు బావిలో మునిగి మహిళా మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకున్నది. వివరాలిలా.. మండలానికి చెందిన విజయ (35) మండలంలోని రాయవరంలో మంగళవారం ఓ శుభాకార్యానికి వెళ్లి వంటలు చేసి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఎండ వేడిమికి రహదారికి పక్కనే ఉన్నబావిలో స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందినట్లు తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9: స్నేహితుడితో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన తెలకపల్లికి చెందిన యువకుడు హైదరాబాద్‌లో మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. వివరాలిలా.. తెలకపల్లికి చెందిన మేస్త్రి బక్కయ్య కుమారుడు యశ్వంత్ (25) హైదరాబాద్‌లో చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితులతో కలిసి సరదాగా హైదరాబాద్‌లోని శామీర్ పేట చెరువుకు మంగళవారం ఈతకు వెళ్లారు. అక్కడ తన స్నేహితుడు కృష్ణత కలిసి చెరువులోకి దిగాడు. ఈత రాక పోవడంతో ఇద్దరూ చెరువులో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుల్లో ఓ యువకుడు ఆంధ్రా ప్రాంతానికి చెందిన వాడు కాగా, మరో యువకుడు తెలకపల్లికి చెందిన యశ్వంత్‌గా గుర్తించారు. ఈమేరకు మృతదేహాన్ని బుధవారం స్వగ్రామం తెలకపల్లికి తరలించారు.

పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

నాగర్‌కర్నూల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో వినూత్న నిరసన చేపట్టారు. సీపీఎం ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలోని ప్రధాన రహదారిపై గ్యాస్ సిలిండర్లు దిష్టిబొమ్మలా పెట్టి కట్టెలపొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. కేంద్రం పెంచిన ధరలను వెంటనే తగ్గించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ.. కేంద్రం పెట్టుబడిదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, పొదిల రామయ్య, యాదయ్య, డీవైఎఫ్ఐ మధు, నర్సింహ, వెంకటేశ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/రూరల్, ఏప్రిల్ 9: పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నేత ఆంజనేయులు మాట్లాడారు.. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సీపీఎం, బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు వేర్వేరుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తాసీల్దార్ ఇబ్రహీంకు వినతిని అందించారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మండలం ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా నాయకుడు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో గ్యాస్ సిలిండరలతో నిరసన చేపట్టారు. తిమ్మస్వామి, శ్రీరాములు, మధు, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, గుండమ్మ, గోవిందమ్మ , దేవమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపుర్ రూరల్, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినందుకు పట్టణంలో ఎన్‌టీఆర్ చౌరస్తాలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి తుమ